జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :288 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 21 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# ఒడిశాలో నవశకం

ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది

రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం

జగన్నాథుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా

ఒడిశా పర్యటనలో ప్రధాని మోదీ



2లో..

## బనకచర్లపై ఎపి సిఎంతో
# చర్చలకు సిద్ధం

జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం

ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం

ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు

23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం

బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు

ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు

ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి

2లో..

మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే.

## ఇంగ్లీష్ వద్దనడం
### పేదలను చులకన చేయడమే

వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే

అమిత్ షా వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



2లో..



2లో..

## బెంగాల్‌లో లారీని ఢీకొన్న బొలెరో వాహనం
### రోడ్డు ప్రమాదంలో 9మంది దుర్మరణం



## మోదీకి కానుకగా ఓ రికార్డు: మంత్రి లోకేశ్

విశాఖపట్నం: విశాఖ వేదికగా గిరిజన విద్యార్థులు 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు' సాధించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో 25 వేల మంది విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి ఈ రికార్డు సృష్టించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... 'ఈరోజు మనం గర్వించాల్సిన రోజు.

యావత్ దేశంతోపాటు, ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోంది. గిరిజన విద్యార్థులను చూస్తుంటే పట్టుదల, క్రమశిక్షణ గుర్తొస్తున్నాయి. ఎన్నడూ లేనివిధంగా ఇంతమంది పిల్లలు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారు. ఇదో ప్రపంచ రికార్డు. శనివారం దీన్ని ప్రకటిస్తారు' అన్నారు. 'విశాఖ అంటే మోదీకి ప్రేమ. అందుకే ఉక్కుప్లాంటు ప్రైవేటీకరణ ఆపారు. రైల్వేజోన్ ఇచ్చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎన్టీపీసీ సంస్థల్లో భారీ ప్రాజెక్టులు ఇచ్చారు. ఈ ఏడాది రెండోసారి విశాఖ వచ్చారు. ఆయనకు కానుకగా మనం ఈరోజు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇచ్చాం' అని లోకేశ్ తెలిపారు. 'యోగా అనేది మన జీవన విధానం. ఈ జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒక రోజు యోగా చేయించేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది' అని లోకేశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు సంధ్యారాణి, సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, అల్లూరి కలెక్టర్ దినేష్‌కుమార్, యోగా గురువు పతంజలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి ఘన స్వాగతం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విశాఖ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. శనివారం విశాఖ వేదికగా జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో ప్రధాని మోదీ భువనేశ్వర్ నుంచి ప్రత్యేకవిమానంలో విశాఖకు చేరుకున్నారు.

భువనేశ్వర్ నుంచి విశాఖకు ప్రత్యేక విమానంలో చేరుకున్న ప్రధాని

పుష్పగుచ్ఛాలతో స్వాగతించిన గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం

అక్కడి నుంచి నేరుగా నౌకాదళ అతిథి గృహానికి మోదీ



విశాఖపట్నం:ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విశాఖ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. శనివారం విశాఖ వేదికగా జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో ప్రధాని మోదీ భువనేశ్వర్ నుంచి ప్రత్యేకవిమానంలో విశాఖకు చేరుకున్నారు. ఆయన సాయంత్రం 6.40 గంటలకు రావాల్సి ఉండగా 50 నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నారు. ఐఎన్ఎస్ డేగా వద్దకు చేరుకున్న ప్రధానమంత్రికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రతాప్‌రావ్ జాదవ్, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. ప్రధాని మోదీ అందరినీ భుజం తట్టి ఆప్యాయంగా పలకరించారు. యోగాంధ్ర ఏర్పాట్లు బాగున్నాయని అభినందించారు. నారా లోకేశ్‌తో కరచాలనం చేస్తూ మెడలోని యోగాంధ్ర ఐడీ కార్డును చూస్తూ భుజంపై చేయి వేసి మాట్లాడారు. స్వాగత కార్యక్రమాల తర్వాత సీఎం, డిప్యూటీ సీఎంలతో కలిసి ప్రధానమంత్రి విమానాశ్రయం నుంచి నేరుగా నౌకాదళ అతిథిగృహానికి వెళ్లారు. అక్కడ కొద్దిసేపు ప్రధాని, ముఖ్యమంత్రి చర్చించుకున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు రోడ్డుమార్గంలో 8:45 గంటలకు కలెక్టరేట్‌లోని రాత్రిబస కేంద్రానికి చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు వేర్వేరు విమానాల్లో విశాఖకు చేరుకున్నారు. వీరికి పార్టీనేతలు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి నేరుగా ఐఎన్ఎస్ డేగా వద్దకు సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు చేరుకొని ప్రధానమంత్రి కోసం వేచిచూశారు.

ఉదయం

# బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం



**న్యూఢిలీ:** బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినెట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి–పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016–2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

భువనేశ్వర్: ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోదీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# యోగాతో యోగ్యత వస్తుంది

**హైదరాబాద్:** యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

# పోలవరంతో భద్రాచలం మునక



హైదరాబాద్:పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడింద న్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయి గూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీలను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

**న్యూఢిలీ:** ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.

సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లిష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

# భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

**న్యూఢిల్లీ:** ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తు న్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు. కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపో యాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు పక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీ యులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమా చారం.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కొనసాగింపు

హైదరాబాద్:సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు.ఈ మేరకు ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడిం చారు.దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో

# జగన్‌లో పెరుగుతున్న అసహనం..అభద్రత

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీడియాలో మాట్లాడిన మాటలు తన అసహనాన్ని, అభద్రతాభావాన్ని తెలియజేస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుంటే సంవత్సరం తర్వాత జగన్ రెడ్డి పరామర్శకు వెళ్లడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌తో, పొదిలిలో అరాచక శక్తులతో జగన్ అల్లర్లు సృష్టించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడారు. అరాచక ర్యాలీ, పైశాచిక ప్రవర్తనతో ఇద్దరు చనిపోయారు వారిని ఎందుకు జగన్ రెడ్డి పరామర్శించలేదని దేవినేని ఉమామహేశ్వర రావు ప్రశ్నించారు. నరుకుతాం.. చంపుతాం.. తొక్కిపడేస్తాం.. అని జనాల్ని బెదిరిస్తారా? 'ప్రజలకు ఏం సందేశం ఇద్దామని అని ప్రశ్నించారు. 82 కేసులున్న తాము వారానికి నాలుగు రోజులు కోర్టులకు వెళ్తున్నామని తెలిపారు. సీబీఐ, ఈడీలో ముద్దాయిగా ఉండి, బాబాయ్ హత్య కేసులో నీ చుట్టుపక్కన ఉన్న కుటుంబ సభ్యులందరూ భాగస్వాములై ఉండి రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నావని మండిపడ్డారు. సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి జగన్ రెడ్డి ఓర్వలేక, తట్టుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు దేవినేని ఉమామహేశ్వర రావు. జగన్ హయాంలోని ఐదేళ్లలో గంజాయి, డ్రగ్స్, నాసిరకమైన మద్యం, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, సోషల్ మీడియాలో బూతులు, స్త్రీలపై దాడులు వంటివి చేసి, ఒక తరం భవిష్యత్ పొట్టన పెట్టుకున్నారని దేవినేని ఉమామహేశ్వర రావు మండిపడ్డారు. ర్యాలీలో వాహనం ఢీకొని ఒకరు, తోపులాటలో ఇంకొకరు చనిపోతే కనీసం పట్టించుకోలేదన్ని÷ర్ అయ్యారు. తల్లికి వందనంపై మొన్నటి వరకు ఎగతాళిగా మాట్లాడిన జగన్ డబ్బులు పడిన తర్వాత మానసిక పరిస్థితిలో ఇబ్బంది కొట్టొచ్చినట్లు కనపడిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు 18 గంటలు కష్టపడుతూ ఏపీని సర్వతోముఖాభివృద్ధి చేస్తుంటే తన వయసు గురించి జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు దేవినేని ఉమామహేశ్వర రావు. కులాల ప్రస్తావన తీసుకొచ్చి మళ్లీ పబ్బం గడుపుకోవాలని జగన్ చూస్తున్నారని దేవినేని ఉమామహేశ్వర రావు మండిపడ్డారు. సిద్ధం సభల్లో నీ అరాచకాలను చూసే జనం నిన్ను 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా ఆయనకు సిగ్గు రావడం లేదని విమర్శలు చేశారు. జగన్‌పై ఉన్న కేసులన్నీ బట్టబయలు అవుతున్నాయని.. డిశ్చార్జ్ పిటిషన్ వేసుకుంటూ కోర్టు మెట్లు ఎక్కకుండా డ్రామాలాడుతున్నారని అన్నారు. ఆయన అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు.. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా, డ్రామాలు వేసినా ప్రజలు పట్టించుకోరని దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు.

# బెంగాల్‌లో లారీని ఢీకొన్న బొలెరో వాహనం



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. శుక్రవారం ఉదయం జాతీయ రహదారి–18పై నోమిషల్ గ్రామ సమీపంలో బొలెరో వాహనం.. ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే వారంతా అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే పురులియాలోని బారాబజార్ పోలీస్ స్టేషన్ పరిధి అడబానా గ్రామంలో జరిగిన వివాహానికి వీరంతా హాజరై.. కారులో తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రం నిమ్డిహ్ సమీపంలోని తిలైతాండ్‌కు వారంతా వెళ్తున్నారని వివరించారు. అతి వేగంతోపాటు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు స్పష్టం చేశారు.

ఈ ప్రమాద వార్త తెలియగానే వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కొన్ని గంటల క్రితమే వీరంతా వివాహ వేడుకల్లో పాల్గొని.. సందడి చేశారని.. పెళ్లికి వచ్చిన బంధువులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వీరు బయలుదేరిన కొన్ని గంటలకే మృతిచెందారని తెలుసుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం



# యోగా ఆంధ్రుడు విజయవంతం చేయండి

మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



21వ తేదీ శనివారం జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షులు చిలేకంపల్లి వీరనారాయణరెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు ఎంపీడీవో కార్యాలయం నుంచి యోగేంద్ర కార్యక్రమం ర్యాలీని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి కుటుంబంలో నీ ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అలాగే విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉదయం 6 గంటల నుంచి 8:30 వరకు జరిగే ఈ యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఎంపీడీవో వీర కిషోర్ మాట్లాడుతూ ఈ యోగా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే కనుక కడప జిల్లా రత్తంగా శనివారం యోగాధర కార్యక్రమంలో ఉన్నదని అందులో భాగంగా బ్రహ్మంగారి మతంలో జరిగే యోగంద్ర కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పాల్గొనాలని అలాగే ప్రజలు కూడా విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ఈవో మల్లికార్జున పంచాయతీ సెక్రటరీలు ప్రభాకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# రాయబండి పాండురంగ చారి విశ్వకర్మ జేపీసీ చైర్మన్

ఉదయం న్యూస్ వనపర్తి.

తెలంగాణ రాష్ట్రం.విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ
.ఉద్యమ బంధువులారా!ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని



ఘనంగా నివాళులర్పించండి.ఈనెల 21వ తేదీన తెలంగాణ జాతిపిత, ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని జయప్రదం చేయాలని విశ్వకర్మ %జీూజ% పిలుపు . తెలంగాణ జాతిపిత,సిద్ధాంతకర్త, స్ఫూర్తి ప్రదాత,ఆచార్య జయశంకర్ సార్ 14వ వర్ధంతిని విశ్వకర్మ జేఏసీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని ఘనంగా నివాళులర్పించాలని పిలుపు . పిలుపులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రతి ఒక్కరూ జాతిపితగా సంబోధించాలనివిజ్ఞప్తి ,అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రఅసెంబ్లీ ఆవరణలో నిలువెత్తు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ...మన విశ్వకర్మ జేఏసీ పక్షాన పిలుపు ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయాన్నిప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది . విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర కమిటీ పక్షాన ...ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతిని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించాలి ...విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర కమిటీ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతినిహైదరాబాద్,లకడికాపూల్,దగ్గర అమరవీరుల స్థూపం వద్ద ఈనెల 21వ తేదీ, శనివారం రోజున ఉదయం :9:30 లకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున సమయానికి హాజరైఘనంగానివాళులర్పించాలని విజ్ఞప్తి:. మీ ఉద్యమ అభినందనలతో .... రాయబండి పాండురంగ చారి .. చైర్మన్ ... అధ్యక్షులుకాసోజు శంకరమ్మ (తెలంగాణ అమరుడుశ్రీకాంతాచారి మాతృమూర్తి)గౌరవ సలహాదారులు ... బైరోజు మల్లేశం, దాసోజు కృష్ణమాచారి,చేరాల జలంధర్ చారి ..కోశాధికారి .. శ్రీరామోజు బాలనరసింహ చారి వైస్ చైర్మన్లు ...నందిపేట రవీంద్రాచారి, సంతోష్ చారి,అందోజు శంకరాచారి, పూసల శ్రీకాంతాచారి,బెజ్జంకి ప్రభాకరాచారి,దాసోజు లలిత,కొత్తూరు సంతోష్ కుమార్, గడగోజు శంకరాచారి,. మారోజు సునీల్ కుమార్ చారి కన్వీనర్స్ ...తొవిటి సదానంద చారి, మారోజు సోమాచారి,రుద్రోజు పురుషోత్తమా చారి,బొడ్డుపల్లి కోటేశ్వర చారి, పోలోజు స్వామి చారి,కొండోజు శ్రీనివాస్, తూములూరి సత్యనారాయణ చారి, కనపర్తి లక్ష్మాచారి, గన్నోజు రవికుమార్, పర్వతం సైదాచారి,, అనుముల శ్రీనివాస్ . కో కన్వీనర్స్ ...మోత్కూరి మల్లాచారి, , మల్లోజు శేఖర్ చారి వడ్ల అరుణ, ఫిరంగి ధర్మచారి,తంగళ్ళపల్లి వినయ్,పూసల ప్రవీణ్ చారి, చిన్నోజు నరసింహ చారి, వనపర్తి రవికుమార్.సాంస్కృతిక సారథులు ..వెంకటాచారి, రాయబండి కరుణాచారి .విశ్వకర్మ జేఏసీ ...తెలంగాణ రాష్ట్ర కమిటీ .

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి కె.సి.ఆర్ కి అండగా నిలుద్దాం.

ఉదయం న్యూస్ వనపర్తి.



ఘనపూర్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి . బి.ఆర్.ఎస్ ఘనపూర్ మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య స్వగృహంలో జరిగింది. ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథిగా నిరంజన్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని మండల నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని 19నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజలకు చేరువకావాలని పిలుపునిచ్చారు.ప్రజల మన్ననలను పొందిన నాయకులను గుర్తించి వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. పార్టీ పట్ల నిబద్ధత,నాయకుని పట్ల విశ్వాసం ఉన్న నాయకులకు పార్టీ అవకాశం ఇస్తుందని అన్నారు. పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు సహకరించే నమ్మకద్రోహుల పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్థిర నిర్ణయానికి వచ్చినారని కె.సి.ఆర్ హయాములో జరిగిన సంక్షేమం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎట్లా నిర్వీర్యం అయినాయో స్పష్టమైన అవగాహనతో ఉన్నారని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ వారికి అండగా నిలవాలని గౌరవ నిరంజన్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ %గ్రా.ు.జ% సామ్యా నాయక్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, ఎస్.టి సెల్ జిల్లా నాయకులు జాత్రు నాయక్,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల అధ్యక్షులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హుండీల ద్వారా 31. 50 లక్షల ఆదాయం



బ్రహ్మంగారిమఠం. ఉదయం ప్రతినిధి

భూత ,భవిష్యత్, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠంలో శుక్రవారం కుండీలను లెక్కించినట్లు ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ గారు మేనేజర్ ఈశ్వర చారి లు తెలిపారు వీరబ్రహ్మేంద్రస్వామి వారి భక్తులు ,కానుకల ద్వారా సమర్పించిన హుండీల ద్వారా ఆదాయం 31 లక్షల 45 వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు నగదు వచ్చినట్లు వారు తెలిపారు అలాగే 13 గ్రాముల బంగారం 280 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు అయితే ఈ హుండీలు లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ తో కలసి ఆలయ అధికారులు హుండీలకున్న శీలులను భక్తులు, బ్యాంకు సిబ్బంది ,ప్రజల సమక్షంలో తొలగించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలకు చెందిన బ్యాంకు సిబ్బంది భక్తులు ప్రజలు తదితరులు హుండీ లెక్కింపు కార్యక్రమం పాల్గొన్నారు

# పేదలకు విద్యా వైద్యం అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలి
చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యునాని ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ, అటెండెన్స్ రిజిస్టర్, ల్యాబ్, మెడిసిన్ స్టోర్ పరిశీలన.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలిఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టల్స్, శానిటేషన్ పై జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్, తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తాంగైర్హాజరైన ఏఎన్ఎం లపై చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.పేదలకు విద్య వైద్యం కచ్చితంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , యునాని ఆస్పత్రులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు మెడికల్ స్టోర్ లో మందుల నిల్వ, క్యాడర్ స్ట్రెంత్, డాక్టర్ల పనితీరుపై పబ్లిక్ హెల్త్ నర్స్ శకుంతల ను అడిగితెలుసుకున్నారు. వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. విధులకు గైర్హాజరైన ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎం లకు ఫోన్ చేసి ఎక్కడున్నారు ఏ వీధిలో వైద్య సేవలు అందిస్తున్నారు ఆ ఆ ఇంటి యజమానితో వారితో మాట్లాడించాలని ఏఎన్ఎం లను సూచించగా వారు సత్వరమే స్పందించి ఇంటి యజమానితో మంత్రి మాట్లాడించారు. మంత్రి వారితో మాట్లాడుతూ వైద్య సేవలు సరిగా అందిస్తున్నారా, మందులు ఇస్తున్నారా, ఏఎన్ఎంలు సరిగా విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. వైద్యశాలకు వచ్చే రోగులకు చికిత్స అనంతరం మెడిసిన్ అందించాలని అలాగే గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు లకు కచ్చితంగా వైద్యం అందించాలని సూచించారు. ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని నియమించడం జరుగుతుందని అన్నారు. ఓపీ వార్డులో ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించి ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు కొరత లేకుండా చూడాలని అలాగే వైద్య అధికారులు, ఏఎన్ఎం లు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది, ప్రశంసనీయమైనదని పేదలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.
జిల్లాలో ప్రతివారం పాఠశాలలు, ఆస్పత్రులు, హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని సానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సూపర్వైజర్ శకుంతల, కార్పొరేటర్ విజయ రెడ్డి, వైద్యులు,పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 18 వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి .

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




ఈనెల కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ జిల్లాలో 27 నుండి 30 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి, వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ కుమార్.ఈ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 1970 డిసెంబర్ 30న స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా అధ్యయనం పోరాటం నినాదంతో ఏర్పాటై 55సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం 55 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం నిర్వహిస్తూ ఎస్ఎఫ్ఐ ముందుకు పోతుందన్నారు. ఎక్కడైతే విద్యార్థుల సమస్యలు ఎదుర్కొంటున్నారో ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించి విద్యార్థుల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థులను పోరాటాలకు సిద్ధం చేస్తూ అనేక విజయాలను సొంతం చేసుకుందన్నారు. పేద విద్యార్థికి విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేస్తూ పోరాటాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. విద్యా పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో నిర్బంధాలని, అక్రమ కేసులను సైతం ఎదుర్కొంటూ పోరాటాన్ని ముందుకు కొనసాగిస్తుందని వారు అన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కనివ్వమని భగత్ సింగ్ స్ఫూర్తితో రాబోవు రోజుల్లో విద్యారంగ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు విద్యార్థులు సిద్ధం అయ్యేందుకు విద్యార్థి సమస్యలు అలుపెరుగని పోరాటం చేసేందుకు ఈ యొక్క అఖిలభారత మహాసభలు నిర్వహిస్తున్నామని అందరూ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, నగర కంటే కమిట మెంబెర్ నిత్య, రఘు,రోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మన ప్రాచీన కళలను కాపాడుకుందాం జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్

ఉదయం న్యూస్ వనపర్తి.



రంగస్థల కళలు మన వారసత్వ సంపద.
కళాకారులను ఘనంగా సన్మానించిన ఎస్పీ
కళా బృందానికి విరాళాన్ని అందజేసిన ఎస్పీ:మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలైన ప్రాచీన రంగస్థల కళలను బ్రతికించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్‌లి అన్నారు.గురువారం తెల్లవారు ఝామున శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో గత మూడు రోజులుగా ప్రదర్శిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర(జీవ సమాధి ఘట్టం)చివరి రోజు నాటక ప్రదర్శనకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారుల అద్భుతమైన నాటక ప్రదర్శనను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. కళలు మానసిక ఆనందాన్ని ఇవ్వడమే గాక గొప్ప సంస్కారాన్ని ప్రబోధిస్తాయని చెప్పారు. సినిమాలు,టీవీలు,సెల్ ఫోన్లు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెంపొంది ఎంత కాలక్షేపాన్ని అందించినా నాటక రంగం యొక్క గొప్పదనం దానిదేనని వివరించారు.గ్రామాలలో నాటక కళ ఆదరింపబడుతూ ఉందంటే అది పల్లె ప్రజల ఔదార్యానికి నిదర్శనమని కొనియాడారు.దీని వల్ల ప్రతి ఒక్కరిలో చక్కటి అనుబంధం పెంపొందుతుందని అన్నారు. భావితరానికి రంగస్థల కళలను పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీపై ఉందని ఆయన సూచించారు. చిన్ననాడు తాను చూసిన నాటకాలను ఎస్పీ గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ నాటకంలో పాల్గొన్న పాత్రధారుల అభినయాన్ని ప్రశంసిస్తూ శాలువా పూలమాలలతో సన్మానించారు.అంతేగాక నాటక సమాజం వారికి జిల్లా ఎస్పీ ఐదు వేల రూపాయల నగదు విరాళాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు, కళాబృందం వారు ఎస్పీ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు, కళాకారులు,ఇతర గ్రామాల నుండి వచ్చిన కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్ లను వెంటనే అరెస్ట్ చేయండి

ఉదయం న్యూస్ వనపర్తి



ఔటర్ టెండర్లలో రూ.7,380 కోట్ల అవినీతి జరిగినా పట్టించుకోరా..?ఐఆర్బీ ఇన్ ఫ్రా సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడమే పెద్ద స్కామ్‌బాండ్ల ద్వారా బీఆర్ఎస్ క్విడ్ ప్రోకోకైటెక్స్ కాంట్రాక్టులోనూ అక్రమాలుప్రజాధనం లూటీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఏసీబీకి బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తిఔటర్ రింగ్ రోడ్డు టోల్ లీజు టెండర్లు మరియు కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్ల ఏర్పాటులో భారీగా అవినీతి జరిగినా పట్టించుకోరా...? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు.శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)డీజీని కలిసి...కేసీఆర్ , కేటీఆర్ లతో పాటు బీఆర్ఎస్ కు చెందిన ఇతర ముఖ్యనేతలపై వెంటనే కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరపాలని కోరారు.అనంతరం ఆయన ఏసీబీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ...ఔటర్ టోల్ టెండర్ పొందిన ఐఆర్బీ ఇన్ ఫ్రా సంస్థ నుంచి, కైటెక్స్ గార్మెంట్స్ నుంచి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పెద్ద మొత్తంలో నిధులు అందాయని పేర్కొన్నారు.నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్.. క్విడ్ ప్రోకోకు పాల్పడటం ద్వారా అధికారాన్ని దుర్వినియోగం చేశారని తెలిపారు.ఐఆర్బీ ఇన్ ఫ్రా సంస్థకు 30 ఏళ్లపాటు ఔటర్ టోల్ వసూళ్లను అప్పగించడం పెద్ద కుంభకోణం అని, ఇందులో రూ.7,380 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు.నిర్వహణ ఖర్చు ఎక్కువ అయ్యే ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలో ఉంచి, ఆదాయం వచ్చే మార్గాన్ని ఐఆర్బీ ఇన్ ఫ్రా సంస్థకు కట్టబెట్టారని తెలిపారు.2023 ఏప్రిల్ 27న ఐఆర్బీకి ఔటర్ టోల్ కాంట్రాక్ట్ దక్కితే.. 2023 జూలై 4న ఐఆర్బీ సంస్థ రూ.25 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లు కొనుగోలు చేసి బీఆ ర్ఎస్ పార్టీకి ఇచ్చిందని, వారం రోజుల్లోనే ఆ డబ్బును బీఆర్ఎస్ విత్ డ్రా చేసుకుందని వివరించారు. తద్వారా క్విడ్ ప్రోకో చోటుచేసుకుందని పేర్కొన్నారు. వరంగల్, రంగారెడ్డి జిల్లాలో కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్ల ఏర్పాటు విషయంలోనూ ఇలాగే క్విడ్ ప్రోకో జరిగిందన్నారు. 2023 జూన్ 16న వరంగల్ కైటెక్స్ కంపెనీ రూ.15 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొంటే.. మర్నాడే బీఆర్ఎస్ పార్టీ వాటిని ఎన్ క్యాష్ చేసుకుందని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలోనూ కైటెక్స్ కంపెనీ 2023 సెప్టెంబరు 12న రూ.10 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లు కొనుగోలు చేసి బీఆర్ఎస్ పార్టీకి ఇవ్వగా, అక్టోబరు 16న ఆపార్టీ వీటిని ఎన్ క్యాష్ చేసుకుందని చెప్పారు.అధికారాన్ని అడ్డం పెట్టుకుని, వేల కోట్ల రూపాయల
ప్రజాధనం లూటీ చేసిన కేసీఆర్, కేటీఆర్ పై వెంటనే కేసులు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరిపి అరెస్ట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్ ,చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, మ్యాదరి రాజ, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అసత్య ప్రచారం చేస్తున్న "జీనియస్ గ్లోబల్ స్కూల్" యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

## గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కే. భాస్కర్ డిమాండ్.

ఉదయం న్యూస్ :దేవనకొండ జూన్ 20



ఎలాంటి అనుమతులు రాకపోయినప్పటికీ అడ్మిషన్లు ఓపెన్ అయ్యాయని మీ పిల్లలకి బంగారు భవిష్యత్తు ఉంటుందని అసత్య ప్రచారాలు చేస్తున్న "జీనియస్ గ్లోబల్ స్కూల్" యాజమాన్యంపై చర్యలు తీసుకొని తక్షణమే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కే. భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం దేవనకొండ మండల విద్యాశాఖ అధికారి ఎం.ఈ.ఓ 1, 2 లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...మండల కేంద్రమైన దేవనకొండ నందు భారత్ పెట్రోల్ బంకు పక్కనే ఎలాంటి ప్రభుత్వ అనుమతులు రాకపోయినప్పటికీ ప్రైవేట్ స్కూల్ పేరుతో అసత్య ప్రచారం నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. బెంగళూరు బేస్ ప్లే స్కూల్ సిస్టం అని ఎటువంటి క్వాలిఫైడ్ లేని టీచర్లను నియమించుకుంటూ ఇన్నైరింగ్ ఫ్యాకల్టీ అంటూ క్వాలిటీ ఎడ్యుకేషన్ అంటూ అడ్వాన్స్ అండ్ ప్లే మెథడ్స్ టీచింగ్ అంటూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందంటూ రండి కలసి నడుద్దాం అంటూ అసత్య ప్రచారాలు నిలిపివేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా దేవనకొండ లో ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోయినప్పటికీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. దేవనకొండలో నూతనంగా నిర్మిస్తున్న విద్యాసంస్థ రేకుల షెడ్డులో మరియు పెట్రోల్ బంకు పక్కనే ఉంద. దానికి మాత్రం విద్యాశాఖ అధికారులు అనుమతులు ఉన్నాయి అంటు తప్పుడు ప్రచారాలు చేయ్యడం జరుగు తుందన్నారు. అలాగే రంగు రంగుల కరపత్రాలతో, ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రేకుల షెడ్డులో తరగతులు నిర్మిస్తూ ఎటువంటి ప్లేగ్రౌండ్ , వివిధ డిపార్టుమెంట్స్ నుండి అనుమతి పత్రలు లేకపోయినప్పటికీ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా సిగ్గుచేటన్నారు. దీన్ని పూర్తిస్థాయిలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గా వ్యతిరేకిస్తున్నామన్నారు ఇప్పటికైనా మోసాలకు పాల్పడుతున్నటువంటి అటువంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అలా చేయని పక్షంలో ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# మేఘన్న అభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం.

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలో
బిశ్రీనివాసపురం 8 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మల్ల రాములు మాతృమూర్తి మరణించిన బాలకృష్ణమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో శ్రీనివాసపురం 8వ వార్డుకు చెందిన ఉమ్మల్ల రాములు మాతృమూర్తి బాలకృష్ణమ్మ ఈరోజు మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ గారు వనపర్తి తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాజీ జెడ్పిటిసి ఏర్పుల వెంకటయ్య యాదవ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ పద్మమ్మ ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి మాజీ కౌన్సిలర్స్
రవి యాదవ్, భాష నాయక్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ
రాములు యాదవ్ చీర్ల అంజి ,చీర్ల రాములు రఘు యాదవ్ పోలికల బాలస్వామి ,గుజ్జుల నరసింహ, రేగు శాంతయ్య, ఏర్పుల నరేందర్ ,గోపాల్ సురేష్ ,వినయ్ ,డీలర్ లక్ష్మయ్య, అందరూ కలిసి మరణించిన బాలకృష్ణమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

# నా కూతురే పరకాల అభ్యర్థి పైసలిచ్చి గెలిపిస్తా

## రాహుల్ బర్త్‌డే వేడుకలో కొండా మురళి వివాదాస్పద కామెంట్స్.?

వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్




సొంత పార్టీ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నేతపై కొండా మురళి ఘాటు వ్యాఖ్యలు
కొందరు నాయకులు టీడీపీ, బీఆర్ఎస్‌లను నాశనం చేశారని ఆరోపణలు,
వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి కుమార్తె సుష్మిత పోటీ అని ప్రకటన.
మంత్రి సురేఖ శాఖకు తానే నిధులు ఖర్చులు భరిస్తున్నానని వెల్లడి
మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు, ఒక ప్రతిపక్ష నాయకుడిని లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన ఆరోపణలు వరంగల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వరంగల్‌లోని పోచమ్మ మైదాన్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొండా మురళి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కొందరు నాయకుల తీరుపై మురళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వరంగల్‌లో కొంతమంది నాయకులు ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి, ఆ తర్వాత ఆ పార్టీని భ్రష్టు పట్టించారు. అనంతరం కేసీఆర్, కేటీఆర్‌ల దగ్గరకు చేరి వారిని కూడా తప్పుదోవ పట్టించి, వాళ్లనూ నాశనం చేశారు, అని ఆరోపించారు. వారిలో ఒకరు గతంలో ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు, అని కూడా మురళి గుర్తుచేశారు.
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తన కుమార్తె సుష్మితా పటేల్ పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని కొండా మురళి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పరకాలలో 75 ఏళ్ల నాయకుడొకరు నా దగ్గరికి వచ్చి కాళ్లు పట్టుకున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిపిస్తే వచ్చేసారి మీకు వదిలేస్తానని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నా కుమార్తె సుష్మితా పటేల్ పరకాల నుంచి బరిలో ఉంటుంది అని ఆయన ప్రకటించారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తమ వర్గం సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులను, కార్పొరేటర్లను మనమే గెలిపించుకోవాలి. అందుకు పైసలివ్వాలి, ఓట్లు వేయించుకోవాలి. ఇదే నా పని, అంటూ ఎన్నికల వ్యూహాలపై తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.
మంత్రి కొండా సురేఖ పదవి విషయంలో ఎలాంటి ఢోకా లేదని, అయితే ఆమె నిర్వహిస్తున్న శాఖలకు నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని మురళి అన్నారు. రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఉండగా కొండా సురేఖ మంత్రి పదవి ఎటూ పోదు. కానీ, ఆమె శాఖలకు పైసలు రావడం లేదు. నేనే ప్రతినెలా ఖర్చులకు రూ.5 లక్షలు పంపిస్తున్నా, అని ఆయన చెప్పడం గమనార్హం. కొండా మురళి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

# డిప్యూటీ సీఎంగా ఏడాది పవన్ ప్రోగ్రెస్ ఇదిగో.!

అమరావతి, ఉదయం న్యూస్



జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి గురువారానికి సరిగ్గా ఏడాది దాటిపోతోంది. మొన్నటిదాకా సినీ నటుడిగా, ఓ రాజకీయ పార్టీ అదినేతగానే కొనసాగిన పవన్ ఏడాది క్రితం డిప్యూటీ సీఎం అనే కొత్త బాధ్యతల్లోకి ఒదిగిపోయారు. డిప్యూటీ సీఎం హోదాలో వపన్ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక రంగాల శాఖలను ఏరికోరి మరి ఎంపిక చేసుకున్నారు. అంతే కాదండోయ్.. ఈ శాఖలపై ఆయన అనతి కాలంలోనే సమగ్ర పట్టు సాధించేశారు కూడా.
ఆది నుంచి పవన్ కల్యాణ్ అంటే ఓపెన్ టాప్ జీపు మాదిరే. ఏ విషయంలోనూ సీక్రెసీని మెయింటైన్ చేయని పవన్.. డిప్యూటీ సీఎం హోదాలోనూ అలాగే సాగారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ లో గతంలో ఏ మంత్రి చేయని కార్యక్రమాలు చేపట్టిన పవన్ ఏపీ ప్రజలతో ప్రశంసలు అందుకున్నారు. పల్లె పండుగ పేరిట పవన్ ప్రారంభించిన ప్రోగ్రాం విశేషంగా ఆకట్టుకుంది. మినీ గోకులాలు పవన్ లోని నిబద్ధతను మరింతగా చాటింది. ఇక పంట కుంటలు, పశువులకు నీటి తొట్టెలు వంటి కార్యక్రమాలతో పవన్ తనదైన శైలి .పనితీను చూపెట్టారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం పవన్ ప్రతిష్ఠను ఎక్కడికో చేర్చేసింది.
కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు నిలిపివేసిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని మరింత కాలం పాటు పొడిగించేలా ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించిన పవన్%ా% ఏపీకి మెజారిటీ నిధులను తీసుకువచ్చారు. ఈ పనితోనే డిప్యూటీ సీఎంగా సత్తా చాటిన పవన్%ా% ఆ తర్వాత పల్లె సీమల్లో వెలుగులు నింపుతూ సాగారు. ఇక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ అటవీ భూములను ఆక్రమించిన దురాక్రమణ దారుల వెన్నులో వణుకు పుట్టించారు. సాక్షాత్తు వైసీపీ అదినేత జగన్ కు చెందిన సరస్వతి పవర్ భూముల్లోనూ అటవీ భూములను గుర్తించిన పవన్.. వాటిని ప్రభుత్వానికి స్వాధీనం చేశారు.
ఇక వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దురాక్రమించిన అటవీ భూములనూ గుర్తించిన పవన్..
వాటిపై కేసులు నమోదు చేయించారు. ఈ వ్యవహారం ఇప్పుడు కోర్టులో నడుస్తోంది. అదే సమయంలో వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబం ఆక్రమించిన అటవీ భూములపైనా చర్యలు తీసుకున్నారు. మొత్తంగా అటవీ భూముల వైపు
చూడాలంటేనే వెన్నులో వణుకు పుట్టేలా పవన్ చేశారని చెప్పక తప్పదు. ఇక డిప్యూటీ సీఎంగానే కాకుండా వ్యక్తిగతంగానూ పవన్ చాలా కార్యక్రమాలే చేపట్టారు. పవన్ చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా ఇలా ప్రజామోదం పొందిందనే చెప్పాలి. తన ప్రోగ్రెస్ ను తానే బయటపెట్టుకున్న పవన్ భవిష్యత్తులో మరింత పారదర్శకంగా, మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# చిన్న అడుగు పెద్ద మార్పు!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



వేసవి సెలవులకు పిల్లలకు ఒక అనుబంధం ఉంటుంది సంవత్సరం పొడుగునా చదివిన పిల్లలకి వేసవి అనేది ఒక ఆటవిడుపు. ఆ ఆటవిడుపులోనే పిల్లలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉంటాయి. గతంలో అమ్మమ్మ నాన్నమ్మ ఊర్లు వెళ్లేవారు. గ్రామాలలో పశువులు, చెట్లెక్కి కాయలు, పండ్లు కోయడం, కాలువలలో ఈదడం, ప్రేమతో చేసే తిను బండారాలు, ఆరుబయట పడుకొని చెప్పే కథలు, స్నేహితులు అలా వేసవి సెలవులు పల్లెల్లో గడచిపోయేవి. ఇప్పుడు దాదాపుగా అది లేకుండా పోయింది. ఆ ఖాళీని భర్తీ చేసేందుకు ఒక చిన్న అడుగు ఎప్పుడూ పెద్ద అడుగే అవుతుంది. చిన్నారుల చుట్టూ వారికి తెలియకుండా విద్వేషాల మాయ తెర అల్లుకుంటుంది. నేటి బాల్యం ఏఏ పరిస్థితుల్లో ఉందో తెలియజేస్తూ.. అందుకు ప్రత్యామ్నాయం చూపెట్టే ప్రత్యేక కథనం: డి జె ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు.
సమిష్టితత్వం, సమానత్వం, సహకారం ఆధారిత సామాజిక పాత్ర ద్వారా బాలల వికాసం
పాపం, పుణ్యం, ప్రపంచమార్గం
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పూవుల్లారా
అయిదారేడుల పాపల్లారా
మెరుపు మెరిస్తే, వాన కురిస్తే,
ఆకసమున హరివిల్లు విరిస్తే
అవి మీకే అని ఆనందించే
కూనల్లారాజి
అచ్చటికిచ్చటి కనుకోకుండా
ఎచ్చటెచటికో ఎగురుతుపోయే
ఈలలు వేస్తూ ఎగురుతుపోయే
పిట్టల్లారా పిల్లల్లారా ఓ చిరుతల్లారా
మీదే, మీదే సమస్తవిశ్వం అంటూ తన శైశవగీతిలో శ్రీశ్రీ చిన్నారుల గురించి అన్న మాటలు. అక్షర సత్యాలు
స్కూలు ఉన్నప్పుడు స్కూల్‌కి వెళ్ళిపోతారు. ఇప్పుడు సెలవుల్లో ఇన్ని రోజులు వాళ్ళను మొబైల్, టీవీ నుంచి దూరంగా ఎలా ఉంచటం అని తల్లిదండ్రులు కూడా ఒకరకంగా ఆందోళన చెందుతున్నారు.
తల్లిదండ్రుల ఆందోళన
తల్లిదండ్రుల
సమస్యలను మనం అర్థం చేసుకోగలం చదువుకి అయ్యే ఖర్చు, వుద్యోగం వస్తుందో లేదో తెలియదు, సక్రమంగా వుంటారో లేదో తెలియదు. కానీ వారి బిడ్డల గురించి వారు ఆలోచించాలి. బాల్యంలో పిల్లలను కేవలం మార్కులు సంపాదించే యంత్రాలుగా చూడకూడదు. సహజంగానే పిల్లలు కళాకారులు ప్రదర్శించడం వాళ్లకు ఇష్టం. దానికి అవకాశం ఇవ్వాలి. వారి ఇష్టాలను గౌరవించాలి వారి ఆలోచనలను ప్రోత్సహించాలి అన్నిరకాల అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అందరితో కలిసి స్నేహంగా ఉండనివ్వాలి.. వాళ్ళ దగ్గర వున్నది ఇతరులతో పంచుకోనివ్వాలి. ఇతరులకు సహాయపడనివ్వాలి వారి చుట్టూ జరుగుతున్న వాటిని కూడా తెలియనివ్వాలి.. డిజె ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# కవితక్క పరిస్థితి ఏమిటి.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



నెలరోజుల క్రితం వరకు బిఆర్ఎస్ పార్టీలో కల్వకుంట్ల కవితని అందరూ ఓ యువ రాణిలా గౌరవించేవారు. ఆ కారణంగా ఆమె ఇంట్లో నుంచి కాలు బయటపెడితే పార్టీ ముఖ్య నేతలు, వందలాది మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆమె వెంట ఉండేవారు.
కానీ ఎప్పుడైతే ఆమె తిరుగుబాటు చేశారో అప్పటి నుంచి ఆమెను తండ్రి కేసీఆర్‌తో సహా పార్టీలో ఎవరూ పట్టించుకోవడం లేదు. కనుక ఇప్పుడు ఆమె తెలంగాణ రాజకీయాలలో ఇదివరకు వైఎస్ షర్మిల ఏవిదంగా ఒంటరిగా మిగిలి పోయారో ఆదేవిదంగా మిగిలి పోయారు.
సిమ్ కార్డు మొబైల్ ఫోన్లో పెడితేనే పనిచేస్తుంది లేకుంటే అదో చిన్న ప్లాస్టిక్ ముక్కగా మిగిలిపోతుంది. తెలంగాణ జాగృతి, పరిస్థితి కూడా అలాగే మారింది. ఆమె బిఆర్ఎస్ పార్టీలో ఉన్నంత కాలం అదో బలమైన శక్తిలా కనిపించేది. కానీ బిఆర్ఎస్ పార్టీకి దూరమైన తర్వాత ఆ సిమ్ కార్డు తెలంగాణ జాగృతి, కూడా ఆశించినంతగా పనిచేయడం లేదు. కనుక తండ్రితో రాజీకి సిద్దపడ్డారు కానీ కేసీఆర్ పట్టించుకోలేదు. కనుక బిఆర్ఎస్ పార్టీ నేతలు కూడా,కనుక కల్వకుంట్ల కవిత ముందు ఇప్పుడు ఒకే ఒక ఆప్షన్ ఉంది. అదే అన్న కేటీఆర్ ని ఏదోవిదంగా ప్రసన్నం చేసుకొని ఆయన ద్వారా తండ్రిని ఒప్పించి బిఆర్ఎస్ పార్టీలోకి తిరిగి వెళ్ళిపోవడం. బహుశః అందుకేనేమో ఎఫ్-1 రేసింగ్ కేసులో కేటీఆర్ కి మద్దతుగా మాట్లాడుతున్నారు. మరి కేటీఆర్ అయినా చెల్లిని కనికరిస్తారో లేదో చూడాలి.

# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి జిల్లా ఎస్పీ

వనపర్తి జిల్లా ఉదయం న్యూస్



గురువారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదుల లో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్, 5%ం% అమలు, %ఎ=మీ%, జనరల్ డైరీ రికార్డులు. రిసెప్షన్ , పిటిషన్ విచారణలకు సంబంధించి పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్ వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు పి, ఆర్, ఓ జిల్లా పోలీసు కార్యాలయం.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ ప్రమోషన్ పొందిన

## వి. కనకయ్య పోలీస్ స్టేషన్ కోహెడ

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పదోన్నతులు రెట్టింపు ఉత్సవం మరింత బాధ్యతను పెంచుతాయిపదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఆనందాన్ని కలిగిస్తాయి.వి. కనకయ్య, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ ప్రమోషన్ పొందారు. పోలీస్ స్టేషన్ కోహెడ.మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేపు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని బాలాజీ నగర్ లోని విశ్వశాంతి హై స్కూల్లో కరస్పాండెంట్ సి శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ యోగేంద్ర అక్షర క్రమంలో కూర్చుని యోగాంద్రగా స్ఫూర్తిగా అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్ఫూర్తిగా నిలిచారు ఈ కార్యక్రమంలో విక్రమ్, సరళ, సుహాసిని, సుభాన్, షేక్షావలి, ప్రభాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ రేపు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మన రాష్ట్రంలో యోగాంధ్ర పేరుతో ప్రభుత్వం ఆధ్వర్యంలో యోగా గురించి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది రేపు వైజాగ్ లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మన దేశ ప్రధానమంత్రి గారు గౌరవనీయులు మోడీ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా విద్యార్థులందరూ యోగాంధ్రగా అక్షర క్రమంలో కూర్చుని శుభాకాంక్షలు తెలపడం జరిగింది యోగ మన దేశ ప్రాచీన కాలం నుండి జరుగుతున్నది యోగా సర్వ రోగ నిరోధ గారిని యోగ చేయటంలా రోగాలన్నీ దూరమవుతాయి యోగాకు దగ్గర అయితే రోగాలకు దూరమైనట్లే యోగ వలన ఆసనాలు వేయడం వలన మానసికంగా శారారికంగా ఆధ్యాత్మికంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది నేటి విద్యా నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులు విద్యార్థి దశ నుండే యోగ నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంగా జ్ఞానపరంగా మానసికంగా బంగారు భవిష్యత్తుల ఉన్నతశ్రేణిలో రాణించగలరు రేపు అన్ని పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారాల అదేశాల మేరకు యోగా దినోత్సవం జయప్రదం చేయవలసిందిగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తరఫున సవినయంగా కోరుకుంటున్నాను

# ఐటిఐ కొరకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చేరేందుకు 10 పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు జూలై 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు %ఉఅ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ కళాశాలలో జరుగు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.

# చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు: లోకేశ్

**అమరావతి, ఉదయం న్యూస్**




టీడీపీ ప్రభుత్వానికి కక్ష సాధింపు ఉద్దేశం లేదన్న మంత్రి లోకేశ్
సాక్ష్యాలుంటే జగన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ.
మద్యం, వివేకా హత్య కేసుల్లో జగన్ ప్రమాణం చేస్తారా అని సవాల్
ప్రధాని మోదీతో భేటీపై తొలిసారి పెదవి విప్పిన మంత్రి నారా లోకేశ్.
సూపర్ సిక్స్ హామీల అమలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. మద్యం కుంభకోణంలో జగన్‌కు ఒక్క పైసా కూడా ముట్టలేదని దేవుడిపై ప్రమాణం చేయగలరా అని బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని చెబుతూనే, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.
జగన్‌కు లోకేశ్ సూటి సవాల్?
మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మద్యం వ్యాపారంలో ఒక్క పైసా కూడా తినలేదని జగన్ దేవుడి మీద ప్రమాణం చేయాలి. ఇదే నా సవాల్ గతంలో వివేకా హత్య కేసులో మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని నేను ప్రమాణం చేస్తానని, మీరు కూడా రావాలని అలిపిరిలో సవాలు విసిరితే జగన్ పారిపోయారు, అని గుర్తుచేశారు. చంద్రబాబు నిజంగా కక్ష సాధించాలనుకుంటే రెండు నిమిషాలు పట్టదని, కానీ తాము విధానాల ప్రకారమే వెళ్తామని, ప్రజలు తమను గెలిపించింది పరిపాలించడానికి, సంక్షేమం, అభివృద్ధి చేయడానికి తప్పితే కక్షసాధింపులతో ఎవరినో జైల్లో పెట్టడానికి కాదని స్పష్టం చేశారు. అయితే, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, సాక్ష్యాధారాల ప్రకారమే ముందుకు వెళ్తామని హెచ్చరించారు. మద్యం కేసులో త్వరలో చార్జిషీట్ దాఖలు చేస్తారని, మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొనడం జగన్ ప్రభుత్వ హయాంలోని వ్యవహారాలపై దర్యాప్తు ముమ్మరం కానుందనడానికి సంకేతంగా కనిపిస్తోంది.
కక్ష సాధింపులు లేవు.. కానీ చట్టం నుంచి తప్పించుకోలేరు.
రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు చేపట్టదని లోకేశ్ పునరుద్ఘాటించారు. మమ్మల్ని ప్రజలు గెలిపించింది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడానికి. అంతేకానీ, కక్ష సాధింపులతో సమయం వృథా చేసుకోం, అని అన్నారు. అయితే, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను, చట్ట ఉల్లంఘనలను మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. చట్టం తనపని తాను చేస్తుంది. సాక్ష్యాధారాలు ఉంటే ఎవరైనా చట్టం ముందు సమానులే అని లోకేశ్ వ్యాఖ్యానించారు.
ప్రధానితో భేటీ – యువతకు దిశానిర్దేశం:
ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీ గురించి లోకేశ్ తొలిసారి ప్రస్తావించారు. ఆ భేటీని అన్‌బిలీవబుల్ గా అభివర్ణించారు. మోదీ తన 25 ఏళ్ల రాజకీయ జీవితానుభవాలను తనతో పంచుకున్నారని తెలిపారు. నాన్న నీడ నుంచి బయటకురా , కష్టపడు. భవిష్యత్తు యువకులదే, కష్టపడి ఎదగాలి. అని మోదీ తనకు సూచించినట్లు లోకేశ్ పేర్కొన్నారు.
రాష్ట్ర అభివృద్ధి.. సంక్షేమానికి ప్రాధాన్యం.
గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెడతామని లోకేశ్ స్పష్టం చేశారు. తల్లికి వందనం కార్యక్రమం దాదాపు 95 శాతం పూర్తయింది. జులై 5 కల్లా మిగిలిన సమస్యలు పరిష్కరించి 100 శాతం పూర్తి చేస్తాం. సూపర్‌సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తాం. అని వివరించారు. జులై చివరి నాటికి విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, అదే రోజు శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు రూ. 2000 కోట్లు క్లియర్ చేశామని, కార్యకర్తలపై గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఆసనం పై ఆసక్తి

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 20**



ఈనెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రమంతటా అవసరమైన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలోనూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఆర్ పి బి ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పంచాయతీరాజ్ అతిథి భవనం వరకు ఉన్న ప్రహరీ గోడలపై యోగాసనాలు చిత్రాలను గీయించారు. వివిధ ఆసనాలు ఉన్న చిత్రాలను ఈ మార్గంలో వెళు _న్న పలువురు ప్రయాణికులు, స్థానికులు ఆసక్తిగా వీక్షిస్తున్నారు.

# పేదవారికి ఆకలి తీర్చడంలో గొప్ప ఆనందం ఉంటుంది

**గుంటూరు, జూన్ 20**




పేదవారి ఆకలి తీర్చడంలో గొప్ప ఆనందం ఉంటుందని, అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని జన చైతన్య సమితి కార్యదర్శి అన్నవరపు స్టాలిన్ బాబు అన్నారు.పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన వడ్లమూడి వెంకటేశ్వర్లు గృహంలో జరిగిన ఫంక్షనలో ఆహారం మిగిలిన విషయాన్ని కొర్లకుంట శ్రీనివాసరావు జన చైతన్య సమితి వారికి తెలపటంతో రాత్రి 11 గంటల సమయంలో వెంకటేశ్వర్లు గృహము వద్దకు వెళ్లి మిగిలిన ఆహార పదార్థాలను సేకరించి గురువారం రాత్రి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరు ప్రభుత్వ వైద్యశాల, రైల్వే స్టేషన్ వద్దకు రాత్రి 12 గంటల సమయంలో తీసుకువెళ్లి తెల్లవారుజామున మూడు గంటల వరకు 150 మందికి భోజనాన్ని పంపిణీ చేశారు.ఈసందర్భంగా స్టాలిన్ బాబు మాట్లాడుతూ ఏ ఫంక్షన్లలోనైనా ఆహారం మిగిలి ఉంటే ఆహారాన్ని వృధా చేయవద్దని మిగిలిన ఆహారం గురించి సమాచారం ఇస్తే ఆఆహారాన్ని తెచ్చి పేదలకు పెడతామని వివరాలకు 888677 7767,9848977677 నంబర్లకు సమాచారం ఇవ్వొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ సయ్యద్ ఖాదర్ బాషా మాట్లాడుతూ నిద్ర లేకపోయినా ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు మనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఆహారం మిగిలిన రాత్రి సమయంలో గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ వద్దకు తీసుకువెళ్లి ఆకలితో ఎదురుచూసే వారికి భోజనం పెడతామని అన్నారు.ఈ సందర్భంగా 155 మందికి భోజనాన్ని పంపిణీ చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు పొందిన అక్రమార్కులను వెంటనే జాబితా నుండి తొలగించండి. జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి, అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఈరోజు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసంలో సభ్యులు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో 33 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రకటించి వారికి పత్రాలు అందజేయడం జరిగింది. కానీ అందులో కొందరు కోటీశ్వరులు, కొందరు రాజకీయ నాయకులు, కొందరు మాజీ కౌన్సిలర్లు కొందరు కౌన్సిలర్ అభ్యర్థులకు జాబితాలో చోటు కలిపించడంతో ఐక్యవేదిక పోరాటం చేసి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే కొందరు మంచివారు తమకు ఇల్లు వద్దని వాపస్ చేయడం జరిగింది. వారికి ధన్యవాదాలు. అదే జాబితాలో మిగతా 150 మంది వరకు అక్రమార్కులు ఉన్నారని వారిని తొలగించాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందనీ, ఇందుకు సంబంధించిన అధికారులను, నాయకులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, ఈ పథకము బీదవారికి ప్రవేశపెట్టిందని అక్రమార్కుల కోసం కాదని, తేల్చి చెప్పిన నాయకులు. లేనియెడల చట్ట ప్రకారం పర్మిషన్ తీసుకుని ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.
పోరాటం చేసే వారి గొంతు ఎవరూ నొక్కలేరని, మా అధ్యక్షుని వాట్సాప్ బ్లాక్ చేసినంత మాత్రాన మా పోరాటం ఆగదని ఇంకా మా గొంతుకలు పెరుగుతాయని హెచ్చరించుచున్నాము.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, కురుమూర్తి, రాము, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటల పెంచడం దుర్మార్గం,పని గంటల పెంపు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలనీ ధర్నా: ఏఐటీయూసీ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**




ఎమ్మిగనూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కార్మికుల పని గంటల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నర్సింహారెడ్డి, విజేంద్ర తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి రోజున రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి,కార్మికుల పని విధానాన్ని 10 గంటలకు మార్చాలని రాత్రి వేళల్లో మహిళలతో పని చేయించాలని నిర్ణయించడం దుర్మార్గమని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నూతనంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను అమలు చేసే దాంట్లో భాగంగానే రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం దొడ్డిదారిలో 8 గంటల పని విధానాన్ని 10 గంటలు చేయాలని నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్నటువంటి ఆశ, అంగన్వాడి,మధ్యాహ్న భోజనం పథకం పనిచేస్తున్న కార్మికులకు అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పై కార్మిక సంఘాల నాయకులు అదే విధంగా స్కీం వర్కర్స్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సంఘం నాయకులు కృష్ణవేణి, వెంకటలక్ష్మి, శిరోమణి, మల్లికార్జున గౌడ్,ఎల్లప్ప, శివ, సుంకన్న,ఖాజా, నరసింహులు, నాగరాజు, వీరాంజనేయులుగౌడ్,రాజు, అబ్దుల్ ఖాదర్, సమీర్,తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన హెడ్ మాస్టర్ సుధాకర్ కు ఘన సన్మానం

## ఉపాధ్యాయుడు నుండి హెడ్ మాస్టర్ గా సుధాకర్ కు పదోన్నతి

**ఎమ్మిగనూరు,ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు మండలం పరిధిలో పార్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యుపీ సుధాకర్ కు ప్రాధానోపాధ్యయులు గా పదోన్నతి లభించింది.శుక్రవారం పార్ల పల్లి గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెడ్ మాస్టర్ గా పదోన్నతి పొందిన సుధాకర్ ను ఉపాధ్యాయులు ,సిబ్బంది ఘనంగా సన్మానించారు. సుధాకర్ పార్లపల్లి లో లెక్కలు ఉపాద్యాయులు గా పని చేస్తూ హెడ్ మాస్టర్ గా పదోన్నతి పై పెద్దకడబురు మండలం కల్లుకుంట గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు బదిలీపై వెళ్లారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాద్యాయులు,సిబ్బంది, విద్యార్థులు సుధాకర్ సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జానకి లక్ష్మి బాయి ఉపాధ్యాయులు సుజాత సదానంద ఎర్రిస్వామి పార్థసారథి చంద్రశేఖర్ బావయ్య జయానంద్ తదితరులు పాల్గొన్నారు

# అవినీతిపై విచారణ ఎటుపోయిందో...!?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సమాచారశాఖను అడ్డగోలుగా దోచుకున్న ఉదంతంపై ప్రభుత్వం విచారణ చేయిస్తోంది. ఒకవైపు విజిలెన్స్ మరోవైపు ఏసీబీ విచారణ జరుగుతోంది. అయితే..ఏడాది కాలంగా ఈ విచారణ నత్తనడకన నడుస్తోంది. నత్తలకు కూడా నడక నేర్పినట్లుగా ఈ విచారణ జరుగుతోందన్న అభిప్రాయాలు జర్నలిస్టు వర్గాల్లో ఉంది. గతంలో సమాచారశాఖ కమీషనర్‌గా వ్యవహరించిన విజయ్‌కుమార్‌రెడ్డి ఆయన సహచరులు అప్పట్లో భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై రాష్ట్ర అసెంబ్లీలో కూడా సుధీర్ఘ చర్చ జరిగింది. అయితే..ఈ చర్చ సందర్భంగా తాము ఆరోపణలను ఎదుర్కొంటున్నవారిని వదిలేయమని, వారిని చట్టం ముందు నిలబెడతామని రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పార్థసారథి సభ్యులకు హామీ ఇచ్చారు. అయితే..ఈ హామిని ప్రభుత్వం ఇంకా నిలబెట్టుకోలేదు. ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్‌కుమార్‌రెడ్డి ఆయన సహచరులను తూతూ మంత్రంగా విచారించారనే విమర్శలు వస్తున్నాయి. విచారణాధికారులు..లోతుగా విచారణ చేయలేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా పత్రికలకు ప్రకటనల విడుదలలోనూ, అక్రిడిటేషన్ల మంజూరు విషయంలోనూ నిబంధనలను పాటించలేదని, వేలాదిగా అక్రిడిటేషన్లు అమ్ముకున్నారనే ఆరోపణలపైనా.. విచారణ సరిగా జరగలేదు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగంలో జరిగిన అవకతవకలు, అవినీతిపైనా విచారణ సరిగా జరిగిన పాపాన పోలేదు. అయితే.. విచారణ జరుగుతోన్న పరిస్థితుల్లోనే గతంలో కమీషనర్‌కు సహచరులుగా పనిచేసిన వారికి వరుసగా పోస్టింగ్‌లు ఇచ్చుకుంటూ పోతున్నారు. గత వారంలో సాధారణ బదిలీల్లో భాగంగా ఇంజనీరింగ్ విభాగంలో అధికారికి పోస్టింగ్ ఇచ్చిన ప్రభుత్వం తాజాగా జాయింట్‌డైరెక్టర్‌గా పనిచేసిన అధికారికి పోస్టింగ్ ఇవ్వడానికి రంగం సిద్ధం చేసింది. వీరిద్దరూ గత కమీషనర్ అవినీతికి, అక్రమాలకు సహకరించారనే ఆరోపణలపై ఏడాది నుంచి పక్కన పెట్టి జీఏడీకి అటాచ్‌చేశారు. అయితే ఇప్పుడు ఏసీబీ, విజిలెన్స్ విచారణలో ఏమీ తేలకుండానే..ఇప్పుడు వీరికి మళ్లీ పోస్టింగ్‌లు ఇవ్వడంపై విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి.

### యోగా సందడిలో..సడేమియా...!?

ముఖ్యంగా మంత్రి కార్యాలయ అధికారి వీరికి పోస్టింగ్‌లు ఇవ్వడానికి ఉత్సాహపడుతున్నారని, ఆయనకు ఎందుకు వీరిపై అంత ప్రేమో అర్థం కావడం లేదని పలువురు జర్నలిస్టులు అంటున్నారు. అత్యంత వివాదాస్పదమైన జాయింట్ డైరెక్టర్‌కు పోస్టింగ్ ఇవ్వడానికి ఆయన రంగం సిద్ధం చేశారని, ఆయన కనుసన్నల్లోనే ప్రస్తుతం దస్త్రం నడుస్తోందని తెలుస్తోంది. రాష్ట్ర పాలనాయంత్రాంగం అంతా విశాఖపట్నంలో యోగా సందడిలో ఉన్న సమయంలో..ఈ అధికారికి పోస్టింగ్ ఇవ్వడానికి దస్త్రాన్ని శరవేగంగా కదిలిస్తున్నారు. మొన్నటికి మొన్న ఇంజనీరింగ్ అధికారికి పోస్టింగ్ ఇచ్చారు. ఆయన ఏమీ అరాచకాలు, అవినీతి చేయలేదని, ఏసీబీ, విజిలెన్స్ ఏమైనా సర్టిఫికెట్ ఇచ్చిందా..? లేదు కదా..మరి ఎందుకు వీరిపై అంత ప్రేమ..? ఒక వైపు ప్రభుత్వ పెద్దలు అవినీతిని, అక్రమాలను, అరాచకాలను సహించమని చెబుతూ మద్యం కేసు, ఇసుక కేసు ఇతర కేసుల్లో పెద్ద పెద్ద వాళ్లను అరెస్టులు చేసి జైలుకు పంపుతుంటే..సమాచారశాఖ అవినీతిపరులపై మాత్రం ఇంత వరకూ చర్యలు లేవు. వీరి అవినీతికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నా..వీరిని ఇంత వరకూ అరెస్టు చేయలేదు. మంత్రి కార్యాలయ అధికారికి వీరు తమ కులం, మతవాళ్లు అనే ప్రేమ ఏమైనా ఉందా....? లేకా ఇంకేమైనా ఉందా..? అనేది తెలియదు. వాస్తవానికి సమాచారశాఖ మంత్రి పార్థసారథి మంచివ్యక్తి అనే పేరుంది. అయితే ఆయన పేరును ఈ అధికారి చెడగొడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకవైపు విజిలెన్స్, ఏసీబీ, కోర్టు కేసులు నడుస్తోన్న పరిస్థితుల్లో వీరికి మళ్లీ అక్కడే పోస్టింగ్‌లు ఇవ్వాల్సిన అవసరం ఏముంది..? అత్యంత వివాదాస్పద అధికారిపై ఈ అధికారికి అంత ప్రేమ ఎందుకు..?

### కృష్ణంరాజు పత్రికకు అక్రిడిటేషన్లు..!

ఇటీవల కాలంలో సాక్షి ఛానెల్ డిబేట్‌లో అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు పత్రిక సంపాదకుడు కృష్ణరాజు పత్రికకు భారీగా అక్రిడిటేషన్లు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. తన పత్రికకు వచ్చిన అక్రిడిటేషన్లను ఈయన అమ్ముకున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. దీనిపై విచారణ జరగాల్సిన అవసరం ఉంది. గతంలో..జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న అధికారే దీనికి కారణం. కేవలం ఆయనొక్కక్కరికే కాదు..అప్పట్లో వైకాపా పార్టీ వారికి, లోకేష్‌ను, చంద్రబాబును దూషించేవారికి భారీగా అక్రిడిటేషన్లు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది యూట్యూబ్ ఛానెళ్లను నడిపేవారికి కూడా అప్పట్లో భారీగా అక్రిడిటేషన్లు ఇచ్చారు. దీనిపై విచారణ జరగలేదు. వెటరన్ జర్నలిస్టులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టుల పేరిట దోపిడీ జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా తూతూ మంత్రంగానే విచారణ జరిగింది. నాటి కమీషనర్ విజయ్‌కుమార్‌రెడ్డి చేసిన ప్రతి అవినీతి, అక్రమాల్లో భాగం ఉన్న వీళ్లను మళ్లీ శాఖలో చేర్చుకుంటే ప్రభుత్వ ప్రతిష్టను వీరు మంటగలుపుతారనడంలో ఎటువంటి సందేహం లేదు.

### లోకేష్ జోక్యం చేసుకోవాలి...?

ప్రస్తుతం సమాచారశాఖలో ఇస్తోన్న పోస్టింగ్‌ల వ్యవహారంలో మంత్రి లోకేష్ జోక్యం చేసుకోవాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. వైకాపాకు అనుబంధంగా, జగన్‌కు స్వంత మనుషుల్లా పనిచేస్తోన్న వీరికి మళ్లీ పోస్టింగ్‌లు ఇస్తే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడానికి వైకాపా వారితో వీరు చేతులు కలుపుతారనడంలో ఎటువంటి సందేహం లేదు. మొదటి నుంచి కులం, మతం పేరుతో వీరు...సమాచారశాఖను భ్రష్టుపట్టించారు. ఇటువంటి వారి విషయంలో..లోకేష్ అప్రమత్తంగా ఉండాలి. వివాదాస్పద అధికారిగా పేరుగాంచిన అధికారి ప్రస్తుతం పోస్టింగ్ లేకపోయినా..ప్రస్తుతం శాఖలో పనిచేస్తోన్న అధికారులపై బెదిరింపులకు దిగితున్నారు. తాను మరో పదేళ్లు శాఖలోఉంటానని, తన వ్యతిరేకులు అంతు చూస్తానని, రిటైర్ అయిన వారు పెన్షన్ ఎలా తీసుకుంటారో చూస్తానని బెదిరింపులకు దిగుతున్నారు. జగన్ పోలీసులను బెదిరించినట్లు ఈ అధికారి శాఖలో ఉన్న అధికారులను, సిబ్బందిని బెదిరిస్తున్నారు. మళ్లీ వస్తాను..మీ అంతు చూస్తాను..అంటూ జగన్ స్థాయిలో బెదిరింపులకు, దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఇటువంటి అధికారులకు మళ్లీ పోస్టింగ్‌లు ఇస్తే ఏమి జరుగుతుందో ప్రభుత్వ పెద్దలే ఊహించుకోవాలని పలువురు జర్నలిస్టులు అంటున్నారు. ప్రస్తుతం వీరికి ఇచ్చిన పోస్టింగ్‌లను రద్దు చేయాలని, అరాచకవాదులకు, అవినీతిపరులకు, వైకాపాకు వంతపాడేవారికి శాఖలో స్థానం లేకుండా చేయాలని జర్నలిస్టు వర్గాలు కోరుతున్నాయి.

# సిఎస్, డీజీపీలకు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

చిత్తూరు జిల్లా, కుప్పం మండలంలోని నారాయణపురం గ్రామంలో ఒక మహిళపై స్థానిక వడ్డీకొండవాడి దారుణమైన దాడిపై మీడియాలో వచ్చిన కథనాన్ని సువో మోటు గుర్తించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ () లకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని ఎన్‌హెచ్‌ఆర్సీ కోరింది. ఈ ఏడాది జూన్ 17న వెలువడిన మీడియా కథనం ప్రకారం, ఈ ఘటన జూన్ 16న చోటు చేసుకుంది. అప్పట్లో రూ. 80,000 రుణంగా తీసుకున్నందుకు ఆమె భర్త తిరిగి చెల్లించకపోవడంతో, ఆ మహిళను వడ్డీకొండవాడు అందరూ చూస్తుండగానే చెట్టుకు కట్టివేసి దారుణంగా కొట్టాడని పేర్కొంది. అనంతరం స్థానిక గ్రామస్తులు ఆమెను విడిపించారని వార్తలో పేర్కొనబడింది. దీనిపై జాతీయ మానవహక్కుల సంఘం స్పందిస్తూ..."మీడియా కథనం నిజమైతే, ఇది తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. దీనిపై స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు డీజీపీకి నోటీసులు జారీ చేసి, రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని
కమిషన్ ఆదేశించింది." ఈ నివేదికలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై తీసుకున్న చర్యల వివరాలు, మరియు బాధితురాలికి భద్రత, పునరావాసం కోసం చేపట్టిన చర్యలు ఏమిటో తెలపాలని ఎన్‌హెచ్‌ఆర్సీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. కాగా ఈ సంఘటన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వంత నియోజకవర్గంలో జరగడం సంచలనాన్ని సృష్టించింది. ప్రతిపక్ష వైకాపా దీన్ని రాజకీయం చేయాలని చూసినా..బాధితురాలికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకున్నారు. బాధిత మహిళపై దాడి చేసిన కుటుంబ సభ్యులను అరెస్టుచేయించారు. తరువాత ప్రభుత్వం తరుపున బాధిత మహిళకు రూ.5లక్షల ఆర్థిక సహాయంతోపాటు, అర ఎకరం భూమి, ఆమె పిల్లల చదువుల ఖర్చును కూడా ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు.

# కలెక్టరేట్లో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, జూన్, 20 :-**



నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్‌ఓ రాము నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిత్యం కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు, అధికారుల, సిబ్బంది తదితర దాహార్తి అవసరాలను తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లా పరిషత్ రూ.7 లక్షలు విడుదల చేసిందన్నారు. గంటకు 500 లీటర్ల సరఫరా అయ్యే మినరల్ వాటర్ తో పాటు బోర్ వెల్, పంప్ సెట్టు, షెడ్ తదితర మౌలిక సదుపాయాలతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

# రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేయాలి

**ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలి**

**రెవెన్యూ సర్వీస్ లో పని చేయడం గర్వించదగిన అనుభూతి**

**ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్ర**

**ఆంధ్ర ప్రదేశ్ లో రెవెన్యూ శాఖలో నూతన సంస్కరణలు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, జూన్ 20:
రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో రెవెన్యూ డే సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సర్వీస్ అనగానే గర్వించదగిన అనుభూతి వస్తుందన్నారు... రెవెన్యూ శాఖలో ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగి అయినా ఈ శాఖలో పని చేస్తున్నందుకు గర్వపడతారన్నారు.. రెవెన్యూ శాఖ అన్ని శాఖలకు తల్లి లాంటిదన్నారు.. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన తర్వాతే మిగిలిన శాఖలు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్రని కలెక్టర్ పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్, విపత్తు నిర్వహణ, ఫైల్స్ నిర్వహణ తదితర పబ్లిక్ కి సంబంధించి ఏ సర్వీసు అయినా మొట్టమొదటిగా ఉండే శాఖ రెవెన్యూ శాఖ అన్నారు.. రెవెన్యూ శాఖలో కాలక్రమేణ అనేక మార్పులు, సంస్కరణలు వచ్చాయన్నారు..ఈ సంస్కరణల్లో తాను పాలుపంచుకున్నానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు..కడప లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ లో ఉన్న సమయంలో 2007- 08 లో ప్రజావాణి సాఫ్ట్వేర్ను రూపొందించి ప్రజల ఫిర్యాదుల పరిష్కారాలను ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు.. బ్యాంక్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అనుసంధానంతో లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యుల్ సాఫ్ట్వేర్ తెచ్చామన్నారు. ఈ యాప్ కి జాతీయ స్థాయిలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కి అవార్డ్ వచ్చిందన్నారు...గుడివాడ ఆర్డీఓ గా పని చేస్తున్న సమయంలో ల్యాండ్ రికార్డ్ ల్లో ఆధార్ సీడింగ్ ప్రక్రియను రూపొందించామన్నారు..రెవెన్యూ శాఖకు సంబంధించిన 65 సర్వీస్ లను మీ సేవ కిందకు తెచ్చామన్నారు. ఈ క్రాప్ యాప్ ను కూడా 2014 సంవత్సరంలో చేశామని, ఇందు కోసం డేటా ఎంట్రీ చేసిన విఆర్ఓ లను కలెక్టర్ అభినందించారు.
ఈ క్రాప్ యాప్ ఇప్పటికి చాలా రాష్ట్రాలు తీసుకొని రావడానికి చాలా కృషి చేస్తున్నాయన్నారు.. ఇక్కడ మాత్రం మనం 2014 సంవత్సరంలోనే ఈ క్రాప్ యాప్ ను తీసుకొని వచ్చామన్నారు..కడప ఆర్డీఓ గా పని చేస్తున్న సమయంలో కొప్పర్తి లో 6 వేల ఎకరాలు భూసేకరణ, ఇళ్ళ నిర్మాణం కోసం 3 వేల ఎకరాలు, 14 రోడ్ విస్తరణ పనుల కోసం భూ సేకరణ యాప్ ను కూడా తయారు చేయడం జరిగిందన్నారు..ఇప్పటికీ కడపకు వెళితే రోడ్ల విస్తరణ చూసినప్పుడు తనకు ఎంతో సంతృప్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు..మనం చేసిన పనులను తర్వాతి కాలంలో అక్కడికి వెళ్లినపుడు వాటిని చూస్తే ఎంతో సంతృప్తి లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.పని భారం ఎంత ఉన్నప్పటికీ కూడా మన దగ్గరికి వచ్చిన ప్రజలతో మాత్రం చాలా మర్యాద పూర్వకంగా మాట్లాడాలని కలెక్టర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు... సేవా భావంతో పని చేయాలని, అప్పుడే ప్రజల నుండి గౌరవం లభిస్తుందని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైన శాఖ అన్నారు.. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు ఈ శాఖ నుండి ఉద్భవించినవే అని, ప్రజలతో మమేకమైనది రెవెన్యూ శాఖ అన్నారు.. అత్యధికంగా ప్రజలకు కావలసిన పనులు, వారి సమస్యల బాధ్యతలు మోయవలసిన శాఖ రెవెన్యూ శాఖ అన్నారు.. ఈ శాఖలో ప్రలోభాలు,వత్తిడి అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం దాదాపు అన్ని పనులు యాప్ ల ద్వారా మరియు ఆన్లైన్ లో చేయవలసి ఉన్నాయని, ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని కోరారు. నిబద్ధతతో , నిస్వార్థంగా ప్రజలకు సేవలు చేసే అవకాశం రెవెన్యూ శాఖకి ఉన్నందున ఉద్యోగస్తులందరూ ఆ విధంగా సేవలు చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని జాయింట్ కలెక్టర్ రెవెన్యూ శాఖ ఉద్యోగులను కోరారు.ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో శ్రీరామదాసు ( కంచర్ల గోపన్న ) భద్రాచలం తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని రెవెన్యూ శాఖ సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం మనం
చేస్తున్న అన్ని ఆన్లైన్ సేవలు దాదాపు మన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారి ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అనంతరం విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు శ్రీమతి శశిదేవి, క్రిస్టఫర్, జయన్న, విజయుడు, హుస్సేన్, రమణ, ఆదినారాయణ, రామన్న, ఎల్ల రాముడు తదితరులను రెవెన్యూ సంఘం తరపున కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు.అంతకముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో రెవెన్యూ డే సందర్భంగా రెవిన్యూ ఉద్యోగుల రక్తదాన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందచేశారు..సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, అజయ్ కుమార్ , కొండయ్య, నాగ ప్రసన్న, సునీతా బాయ్,
కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ రాముడు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమిషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి,

# పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

**పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా**

**విదేవీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం**

**లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా**

**మీడియాతో కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ**

తిరువనంతపురం కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను
ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను.' అని ఎంపీ థరూర్ తిరువనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్న సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ తదితర



పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్టాండ్‌ను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్థాన్ చేస్తున్న పన్నాగాల్ని, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ ఏకపక్షంగా మద్దతునిస్తూ అనేక ఎ÷-లాట్ ఫాంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయా అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నందున ఇప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అక్కడ నా స్నేహితుడు గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగిందని.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేసడ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ దానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి.

ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు

తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ

రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్ధరహితమైన విషయం.

# ఆహారధాన్యాల దిగుమతులు దేశీయంగా రైతుకు సవాల్

న్యూఢిల్లీ: దేశంలో ఆహర ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగకపోవడంతో పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా,



బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించ డంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడమంటే, వ్యవసాయ ఔట్‌సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమైపోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి. చౌకైన దిగుమతులను అనుమతించడమంటే, వ్యవసాయం నుంచి రైతులను బలవంతంగా బయిటకు పంపడమే. పంటలు దిగుబడులు సమయంలో దిగుమతులు వెల్లవలా వచ్చిపడటాన్ని ఎలా సమర్థించుకుంటారు. అందువల్ల ధాన్యం ఉత్పత్తి, దిగుమతులు, ఎగుమతులు తదితర అంవాలపై స్పష్టమైన వ్యయసాయ విధానం రూపొందించుకుటే తప్పమనం సంక్షోభం నుంచి బయటకురాలేం.

# దక్షిణాది తురుపుముక్క పవన్ కళ్యాణ్ !

జనసేనాని,ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించన ఘనుడు ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్నష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది. హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా.

# అభివృద్ధికి కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి.. దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. రానున్న నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. డిప్యూటీ సీఎంగా, వివిధశాఖలకు మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిన సందర్భంగా సుపరిపాలనకు ఏడాది పేరుతో 20 పేజీలతో కూడిన 2024-2025 సమగ్ర అభివృద్ధి నివేదికను పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ప్రగతి, పారదర్శకత, సుస్థిరత, జవాబుదారీతనం, గ్రామ స్వరాజ్యానికై ముందడుగు, హరితాంధ్ర సాధనకై మరో అడుగు అంటూ ఈ నివేదికను ప్రజలకు పవన్ కల్యాణ్ వివరించారు. గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయా నికి అండగా నిలబడి, ఏపీని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూ ర్తిగా ధన్యవాదాలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది, అభివృద్ధికి దూరమైంది, శాంతిభద్రతలు క్షీణించాయి. యువత భవిష్యత్తుపై నీలి



మేఘాలు కమ్ముకున్నాయి. మహిళలకు రక్షణ కరువైందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. 'రాష్ట్ర రాజధాని నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా కదలకుండా నిర్మానుష్యంగా మారిన సమయంలో రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పరిపాలనను పునరుద్ధరించేందుకు, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశాన్ని ప్రపంచ నాలుగో ఆర్థిక వ్యవస్థగా నిలిపిన దార్శనికుడు, నవభారత నిర్మాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో.. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలబడి పోరాడి మన సమష్టి సహకారంతో ఎన్డీఏ కూటమి 164 అసెంబ్లీ సీట్లను గెలిచి 94శాతం స్ట్రైక్ రేటుతో చారిత్రాత్మక విజయం సాధించింది. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆహర్నిశలు కృషి చేస్తూ సంవత్సర కాలంలోనే గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తూ, ప్రజల్లోనే కాకుండా, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశాం. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేందప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుం డటంతో ఏపీ అన్ని రంగాల్లో సమష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2017 సాధించే దిశగా అడుగులు వేస్తోంది' అని పవన్ కల్యాణ్ వెల్లడించారు. 'రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే నేను గత సంవత్సర కాలంలో చేపట్టిన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని,సాధించిన విజయాలను ప్రజలందరి ముందు ఉంచడం నా నైతిక బాధ్యతగా భావిస్తూ, అధికార బాధ్యతలు స్వీకరించి సంవత్సరమైన సందర్భంగా ఈరోజు మీ ముందుకు తీసుకొస్తున్నాను.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు

**605 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 9 లక్షల మందితో యోగా...**

**కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారంగా యోగాసనాలను ఆచరిద్దాం..**

**జిల్లాలో యోగా వేడుకను పండుగలా నిర్వహిద్దాం...**

**జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ.**



**విజయవాడ:** జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పండుగలా నిర్వహించేలా ఏర్పాట్లు చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈనెల 21వ తేది శనివారం అంతార్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే యోగాపై గురువారం నగరంలోని కలెక్టరేట్ నుండి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలతో జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియలు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతార్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటారన్నారు. విశాఖపట్నం ఆర్‌కె బీచ్ వద్ద ఐదు లక్షల మంది యోగా వేడుకలో పాల్గొని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదయ్యే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం నిర్వహించి జిల్లాలోని 605 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో సుమారు 9 లక్షల మంది యోగా వేడుకలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకు అవసరమయ్యే ఎల్ఇడీ స్కీన్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఇంటర్‌నెట్ సౌకర్యాలను కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ అయిన ఆయా ప్రాంతాలలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాన్నారు. కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారంగా యోగాసనాలను ఆచరించాలన్నారు. ఆ కార్యక్రమాన్ని ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేది శనివారం నిర్వహించే స్వచ్ఛాంద్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. పరిసరాలను పరిశుభ్రం చేస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని, అవగాహన ర్యాలీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్రకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించాలన్నారు. యోగాతో పాటు స్వచ్ఛాంద్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని కూడా సమన్వయం చేసుకుని జిల్లా వ్యాప్తంగా పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు .వీడియోకాన్ఫరెన్స్‌లో డిపివో పి. లావణ్య కుమారి గ్రామ వార్డు సచివాల యాల ప్రత్యేక అధికారి జి.జ్యోతిలు ఉన్నారు.

# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్



ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు.

అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో




చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..

## నేరుగా ఓటిటిలోకి ఉప్పుకప్పురంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా..తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.

# 8 వసంతాలతోలక్

## పరీక్షించుకోనున్న కేరళ కుట్టి



మలయాళ ఇండస్ట్రీ నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు టాలీవుడ్‌లో తమ లక్ పరీక్షించుకునేందుకు వస్తుంటారు. అలా వచ్చిన మరో ముద్దుగుమ్మ అనంతిక సనిల్ కుమార్. 15 ఏళ్లకే యాక్టింగ్ కెరీర్‌లోకి అడుగుపెట్టింది ఈ కేరళ కుట్టీ. బేసికల్లీ క్లాసిక్ డ్యాన్సర్. యాక్టింగ్ పై ప్యాషన్‌తో నటనవైపు అడుగులేసిన అనంతిక రాజమండ్రి రోజ్ మిల్క్ చిత్రంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. మ్యాడ్‌లో నార్నే నితిన్‌కు జోడీగా నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కానీ ఆ ఆనందాన్ని మిగల్చేదు తమిళ ఇండస్ట్రీ. కోలీవుడ్‌లో నటించిన రెండు చిత్రాలు రైడ్, లాల్ సలామ్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. దీంతో కెరీర్ డైలామాలో పడిపోతున్న టైంలో వచ్చిందే 8 వసంతాలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 8 వసంతాలు మరికొన్ని గంటల్లో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. పొయెటిక్, ఫీల్ గుడ్ మూవీగా తీసుకు వస్తున్న ఈ సినిమా కథ ఆమె చుట్టూనే తిరుగుతోంది.

# నేడు కుబేర మూవీ విడుదల

ఎపిలో టిక్కెట్ల పెంపుపకు అనుమతి

నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి.

ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది. మూడు గంటల పాటు శేఖర్ కమ్ముల ఏం చెప్పబోతున్నారా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

అలాగే తెలుగు, తమిళ వెర్షన్ రన్‌టైమ్‌లో స్వల్ప మార్పు ఉంది. తెలుగులో ఒక నిమిషం నిడివి తక్కువతో థియేటర్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడించారు. సాంకేతికంగా ఏర్పడిన సమస్య కారణంగా అలా కట్ చేయాల్సి వచ్చిందని, ఈ మార్పు కథపరంగా ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.






## రైతు కూడబెట్టిన 2లక్షల బుగ్గిపై ప్రస్తావన

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు దర్శకుడు శేఖర్ కమ్ముల. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఆయన 2021లో జరిగిన ఒక సంఘటన గురించి పంచుకున్నాడు. కూతురి పెళ్లి కోసం ఒక రైతు 2 లక్షలు దాచుకోగా.. ఆ డబ్బు మంటల్లో కాలిపోతే శేఖర్ కమ్ముల అతడికి ఆర్థిక సహాయాన్ని అందించాడు. విషయం గురించి తాజాగా మాట్లాడుతూ.. కూతురి పెళ్లి కోసం ఓ రైతు దాచుకున్న డబ్బు కాలిపోయిందని తెలిసి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

# పెద్ది సినిమా నుంచి మరోలుక్ విడుదల

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు.ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,